## అధ్యాయము 13

# సర్వోత్తమమైన మార్గము

12:31లో "సర్వోత్తమమైన మార్గమును" సూచించిన తరువాత, బైబిలులో అతి రమ్యమైన మరియు గాఢమైన విషయములలో ఒకదానిని పౌలు ప్రారంభించినాడు. అతడు వివిధరకములైన అద్భుత వరములను గూర్చి చర్చించుచున్నాడు. మరింత కనిపించే వరముల కొరకు కోసం లోకానుసారమైన మనస్సుతో కూడిన పోటీ సంఘములో చీలిక ఏర్పడుటకు కారణమైనవి, అయితే పౌలు అద్భుత వరములు శరీరములో ఐక్యతను పెంచవలసియున్నదని అందుకు వాటిని ఉపయోగించవలెనని నొక్కి చెప్పినాడు. ప్రస్తుతమునకు పౌలు కొరింథీయులకు తెలిసియున్న ఆకర్షణీయమైన వరముల విషయమును ప్రక్కనబెట్టి, అద్భుతముగా ఆత్మ అనుగ్రములేని లక్షణమైన ప్రేమను గురించి మాటలాడినాడు. ఆయన వ్రాసిన ప్రేమ ఒక క్షణములో వచ్చిపోయే సౌఖ్యమైన భావము కాదు. అది దిశ నిర్దేశముతో ప్రారంభమై క్రియతో ముగియు స్థిరమైన ఒక విధానము.

క్రైస్తవ జీవితములో ప్రేమయొక్క శ్రేష్టత్వమును గూర్చి బైబిలు మనకు అందించిన ఈ గొప్ప ప్రకటన సంఘములో ఐక్యత మరియు విభజనను గూర్చిన పౌలు చర్చనుండి ప్రక్కకు తొలగిపోయేది కాదు. సమాధానము, ప్రేమ సంఘములో పాలించబడుతున్నప్పుడు, శరీరములో విడి భాగములకన్నా వాటి మొత్తము శ్రేష్టమైనది, అయితే ప్రజలు వాటిని గూర్చి చెప్పుకొనుటకు లోతుగా ఆలోచిస్తారు. వ్యక్తిగత క్రైస్తవులు ఒకరినొకరు ప్రేమించుకొని, ఆదరించుకొనినప్పుడు ప్రతి ఒక్కరి వరములు వృద్ధి చెందుతాయి అని చెప్పుట చాలా శ్రేష్టమైనదిగా ఉంటుంది. వారు తోటి విశ్వాసులనుండి సహాయము పొందుట, సహాయము చేసినప్పుడు, వ్యక్తులు ఒక్కొక్కరిగా మొత్తమునకు సహాయపడతారు, అప్పుడు మొత్తము వాటి భాగములకన్నా శ్రేష్టమైనది కాదు.

ప్రేమయొక్క శ్రేష్టత్వమును గూర్చిన పౌలు సాక్ష్యమునకు లేఖనములంతట విస్తారమైన ఆధారములు కనుగొనబడినవి. మోషే ధర్మశాస్త్రములో ప్రధానమైన ఆజ్ఞ ఏదని అడుగబడినప్పుడు, యేసు వెంటనే జవాబిచ్చినాడు. మధ్య యుగ సంబంధియైన యూదా పండితుడు Maimonides (1135-1204) ధర్మశాస్త్రములో మొత్తము 613 ఆజ్ఞలను గుర్తించియుండగా;[1] యేసు వాటినన్నిటిని రెండు ఆజ్ఞలలో కూర్చినాడు:

> అందుకు యేసు - ప్రధానమైనది యేదనగా - ఓ ఇశ్రాయేలు, వినుము; మన దేవుడైన **ప్రభువు** అద్వితీయ **ప్రభువు**. నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ

పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన **ప్రభువును** ప్రేమింపవలె నను నది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలె నను నది రెండవ ఆజ్ఞ. వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను (మార్కు 12:29-31).

దేవుని కృపను గూర్చి మరియు గొఱ్ఱెపిల్ల రక్తముద్వారా కొనబడినందున అందరికి అందుబాటులో ఉన్న పాపములకొరకైన రక్షణను గూర్చి, క్రైస్తవులను కదలించుటకు ప్రేమ బలవంతము చేయు శక్తియైయున్నది. పౌలు తరువాత కొరింథీయులకు వ్రాసిన పత్రికలో "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలాగనగా అందరికొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరు మృతిపొందితిరి" (2 కొరింథీ. 5:14) అని వ్రాసినాడు.

"ప్రేమ," "విశ్వాసము," "కృప" లాంటి మాటలు యేసు క్రీస్తును ఒప్పుకొనువారికి ఆధార సూత్రములుగా గుర్తింపబడినవి. పౌర రాజ్యములలో, "దేశభక్తి," "స్వేచ్ఛ," "కుటుంబము" లాంటి మాటలు ముఖ్యమైనవై యుండవచ్చును. అలాంటి మాటలతో వచ్చిన చిక్కు ఏమిటంటే, అవి ఒక నిర్మాణాత్మకమైన అర్థము లేకుండ ఎటుపడితే అటు సులభముగా వంగేవిగా ఉన్నవి. ఒక మాట బాగా చుట్టబడినప్పుడు, అది అసలు పూర్తి అర్థమునే కోల్పోతుంది.

దాని సుదీర్ఘ చరిత్రలో, ప్రేమ, విశ్వాసము, కృప లాంటి నమూనాలను నిర్వచించుటతో క్రీస్తు సంఘము లీనమైపోయినది. ఒక మాటను హద్దులో ఉంచి, దాని ద్వారా తెలియబడిన యోగ్యమైన ప్రతి మాట దానికి సంబంధించి ఉండదని స్థిరముగా చెప్పుట, ఒక మాటను నిర్వచించుట అవుతుంది. ఆ సూత్రములను గూర్చి ఒక స్థాయిలో అవగాహనలేకుండ ఎవరు ఆ సూత్రముల ద్వారా నడిపింపబడరు. "విశ్వామును" మాటలలో ఉంచుటకు హెబ్రీ గ్రంథకర్త ఉదాహరణలను వాడినాడు (హెబ్రీ. 11). 1 కొరింథీ. 13లో పౌలు ఆచరణ యోగ్యము కాని స్థాయినుండి నిర్మాణాత్మకమైన ప్రవర్తన స్థాయికి "ప్రేమ"ను కదిలించినందుకు క్రైస్తవులు ఆయనకు కృతజ్ఞులైయుండవలెను.

## ప్రేమయొక్క ప్రాముఖ్యత (13:1-3)

**[1]మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునైయుందును. [2]ప్రవచించు కృపావరము కలిగి మర్మము ల న్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను. [3]బీదలపోషణ కొరకు నా ఆస్తియంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజన మేమియు లేదు.**

ఆత్మ, పౌలు చదువరులకు వివిధరకములైన వరములను ఇచ్చియున్నాడు; అయితే ప్రేమలేకుండ ఇవన్ని కేవలము శబ్దములే అని అపొస్తలుడు చెప్పినాడు (13:1).

పౌలు తన చేతులను కొరింథీ విశ్వాసులపై ఉంచినాడు మరియు ఆత్మ వారికి ఆత్మీయ వరముల యొక్క అసాధారణ శక్తులను ఇచ్చియున్నాడు. నాయకత్వ శక్తిగల క్రైస్తవులకు అద్వితీయ వరములను అందించు బాధ్యతను అపొస్తలుల కార్యాలయము కలిగియున్నది మరియు అలా అందించుటకు చేతులుంచుట బాహ్య చిహ్నముగా ఉన్నది (అపొ. 8:14-17; 2 కొరింథీ. 12:12 చూడండి). వారెన్నుకొనిన విధముగా, శక్తులను అభ్యసించుటకు వారు సామర్థ్యము కలిగి యుండుటవలన, కొంతమంది క్రైస్తవులు వాటిని కచ్చితముగా తమ స్వంత అవకాశముల కొరకు ఉపయోగిస్తున్నారు. భాషలు మాటలాడు వరము ప్రత్యేక సంబంధముగల విషయమైయున్నది.

కొరింథీయులకు సంబంధించి తప్ప పౌలు పత్రికలలో మరెక్కడ భాషలు చర్చించబడలేదు. అపొస్తలుల కార్యములలో మూడుసార్లు భాషలు ఉదహరించబడినవి (2:4-8; 10:46; 19:6). కొరింథీయులకు సంక్రమించిన ఇతర జాబితాలలో భాషలు మాటలాడు వరము కనిపించదు (రోమా. 12:4-8; ఎఫెసీ. 4:11-13; 1 పేతురు 4:10, 11). క్రొత్తనిబంధనలో భాషలు మాటలాడుట అరుదుగా కనిపిస్తుంది. కొందరు "భాషలను" తిరిగి నిర్వచించి, "ఉత్సాహపూరిత మాట" ("charismatic utterance") అని వారు పిలచు భావోద్వేగ నడిపింపుతో ఈ వరమును సమానము చేస్తున్నారు. నేడు చిట్టచివరి సమాజారాధన అనుభవము యొక్క సమాన స్థాయికి భాషలు మాటలాడుటను మార్చవలెననివారు ప్రయత్నము చేస్తున్నారు. ఈ విధమైన భాషలు మాటలాడుటను గూర్చి క్రొత్త నిబంధనలో బైబిలు సంబంధమైన ఆధారము లేదు.

కొరంథు సంఘములో కొందరు సాధారణ పద్ధతుల ద్వారా వారు నేర్చుకొనని భాషలు మాటలాడుటకు అద్వితీయ శక్తి కలిగియున్నారు. అద్భుత సంఘటనలు జరిగినవని చెప్పుకొనుట గ్రీకు - రోమా ప్రపంచములో చాలా అరుదు, అయితే అన్య సమాజములోని పోల్చదగిన ఏ అభ్యాసము నుండైనా పౌలు తన స్వంత ప్రవర్తనను మరియు క్రైస్తవుల ప్రవర్తనను వర్గీకరించుటకు జాగ్రత్తగా ఉన్నాడు. అతనికి మరియు వారి సంతవీధులలో సంచరించు గ్రీకు తత్వవేత్తలకు మధ్య కొంత పోలికె ఉన్నట్లు కనబడినప్పటికి, అపొస్తలుడు తనది, జ్ఞానమున్నట్లు నటించే వారిలాంటి శీలము కాదని స్పష్టము చేసినాడు (1 కొరింథీ. 9:15; 2 కొరింథీ. 12:13, 14; 1 థెస్స. 2:9). కొన్ని గ్రీకు కల్ట్స్, ఒక మాదిరి ఉద్రేక ప్రేరణ, యాంత్రికత, అర్థములేని కిచకిచ ధ్వనుల లక్షణములను కలిగియున్నవి. కొందరు అలాంటి కల్ట్స్ అభ్యాసములను క్రైస్తవులు భాషలతో మాటలాడుటతో సమానము చేసినారు.[2] భాషలు మాటలాడు వరములు కలిగిన క్రైస్తవుల ద్వారా మాటలాడబడిన భాషలనుండి, గ్రీకు ప్రవచన పలుకులకు సాధారణ పారవశ్యపు (ఎక్స్టాటిక్) ప్రసంగము, రూపము మరియు పని రెండింటిలోను వ్యత్యాసమైనదని పౌలు గుర్తించినాడు.

భాషలు మాటలాడుటకు విరుద్ధముగా, గ్రీకుమాట "ప్రేమ" (ἀγάπη, *agapē*) మొదటి శతాబ్దపు గ్రీకు-రోమా ప్రపంచములో పోలికెలేకుండ సంఘములో అభివృద్ధిచెందిన సందర్భమును చిత్రించినది. ఒకని స్థానములో మరొకని ఉంచుకొని ఇతరుల మంచి కొరకు క్రియచేయు ఆలోచనను అది కప్పి ఉంచినది. ఇతర వ్యక్తి యొక్క యోగ్యతను పరిశీలించకుండ మరియు వారినుండి ఏమియు ఆశించకుండ దయగల

కార్యములలో క్రైస్తవుడు ప్రేమను అందిస్తాడు. అలాంటి ప్రేమ యొక్క ఆధారము ప్రేమను ఇచ్చువారి హృదయములో కనుగొనబడుతుంది కాని, ప్రేమను పొందేవారి యోగ్యతలలో కాదు. రక్షకుని పంపించుట ద్వారా దేవుడు చూపించినది ఇలాంటి ప్రేమనే, మరియు అది యేసు సిలువపై ప్రదర్శించిన యోగ్యతయైయున్నది.

కొరింథులోని క్రైస్తవులు భాషలు మాటలాడుటను అధిక ప్రశస్థమైన స్థాయికి ఎత్తిపట్టుచుండగా, వారి అంచనాలను పౌలు జాగ్రత్తగా చర్చించాడు. ఒకడు "మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను" (13:1) మాటలాడినను, ప్రేమలేకపోతే అది మ్రోగెడి కంచుతో సమానమని అతడు చెప్పినాడు. ప్రేమ అందరిచేత అలవరచుకొనబడు సాధారణ లక్షణం. "దేవదూతల భాషలు" అనగా పౌలు ఉద్దేశమేమిటనేది అనిశ్చయము, ఒకడు మిక్కిలి పసందైనదిగా ఊహించుకొను శబ్ధముల ఉచ్చరణను అతిశయముతో చెప్పుట మాత్రమే అతని ఉద్దేశమై యుండవచ్చును.

13:1-3లో అపొస్తలుడు "నేను" అను ప్రథమ పురుష సర్వనామమును వాడుటద్వారా మార్చినాడు. సందర్భము వచ్చినప్పుడు అతడే భాషలలో మాటలాడినాడు,[3] అయితే వరము ప్రేమకన్న తక్కువ ప్రాముఖ్యత గలదని అతడు గుర్తించినాడు.

**వచనము 1.** ప్రేమలేనప్పుడు, భాషల యొక్క చమత్కారమైన ప్రదర్శన **మ్రోగెడు కంచును గణగణలాడు తాళము** యొక్క శబ్దమునకు సమానమవుతుంది. దేవుని ప్రేమించుటలో మరియు ఒకరినొకరు ప్రేమించుటలో క్రైస్తవులు తప్పిపోయినప్పుడు సంఘము యొక్క ఐక్యత, సౌహార్దం మరియు సహోదర ప్రేమ భయపెట్టబడతాయి. రెండవ శతాబ్ధపు ప్రాథమిక దశలో, ఇజ్ఞాషియస్ మరియు ఇతరులు సామెతల రూపములో తెలుపుటను అవలంభించినారు. భావ రూపములో వారు, క్రైస్తవులు మరియు వారి నాయకులు వీణలోని తంత్రులవలె కలసి కదులుతారు అని చెప్పినారు.[4] ఒకని స్వమహిమకొరకు భాషలను వాడుట పొంతనలేని శబ్ధములను మాత్రమే పుట్టిస్తుంది.

"మ్రోగెడు" χαλκός (*chalkos*) అను పదము అక్షరార్థముగా రాగి లేక ఇత్తడిని సూచిస్తుంది. క్రీ.పూ. 146లో రోమా బలగములద్వారా కొరింథు జయింపబడిన తరువాత, ఇత్తడితో చేయబడిన కొరింథు యొక్క చేతి బొమ్మలు రోమాలో బహు విలువైనవైనాయి. దానికి విరుద్ధముగా, పట్టణము దోచుకొనబడిన రెండు వందల సంవత్సముల తరువాత, కొరింథీయుల ఇత్తడి ద్వారా తయారు చేయబడిన చేతివృత్తులను సంపదగా చూస్తున్న రోమా శ్రీమంతుల వర్గమునకు పౌలు ఎఫెసునుండి వ్రాసినాడు. తరువాత, అలాంటి ఊహ అతని ప్రకటనకు చిన్న అర్థమును జతచేసినది. రాగితో చేయబడి, నాటక ప్రదర్శనశాలలో ఉత్పత్తుల ధ్వని తరంగ పూల కుండిలు పౌలు మనస్సులో ఉండి ఉంటాయని ఇటీవల సిద్ధాంతము.[5] అపొస్తలుడు స్పష్టముగా వ్యతిరేక ఫలితము మనస్సులో కలిగియుండుట వలన, ఈ సాహచర్యము కూడ అసంభావ్యముగా ఉన్నది: ప్రేమలేనప్పుడు భాషలతో మాటలాడుట నిజమైన కంచు శబ్ధము శ్రోతలకు ఫలితము నివ్వనట్లే వినువారికి ఇది కూడ ఎలాంటి ప్రయోజనమును ఇవ్వదు అని పౌలు చెప్పుచున్నాడు. చివరిలో, సాంప్రదాయక వివరణ శ్రేష్టమైనది: పౌలు

యొక్క "గణగణ" శబ్ధము, సంగీత సంబంధ పనిలేని ఒక లోహపు వస్తువు, ఆ వస్తువు "మ్రోగెడు కంచుకు" సమానమైనది. కంచును సుత్తెతో కొడితే శబ్ధము వస్తుంది, అయితే దానివలన ప్రయోజనము లేదు; అదే విధముగా, స్వమహిమ కొరకు ప్రదర్శనగా భాషలు మాటలాడుట క్రీస్తు శరీరమునకు ఏ సహాయమును చేయదు.

**వచనము 2.** ప్రేమలేకుండ వరమును అభ్యసించువాడు **ఏమీ లేనివాడు**. ఈ అధ్యాయపు మొదటి మూడు వచనములలో, వ్యూహాత్మక "అయితే"ను (ἐάν, *ean*) పౌలు ఐదు సార్లు వాడినాడు. హఠాత్తుగా కాక అతడు, ". . . భాషలతోను నేను మాటలాడినను" (13:1) అను అందుబాటులో ఉన్న విషయముపై మొదట దృష్టిపెట్టినాడు. ఆ తరువాత అతడు **ప్రవచించు కృపావరములు కలిగి . . . సంపూర్ణ విశ్వాసము గలవాడనైనను** . . . అని కొనసాగించినాడు, తరువాత "బీదలపోషణకొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను . . ." (13:3) అని చెప్పినాడు. ఈ క్రియలన్ని క్రీస్తును ఎరిగినవారి ద్వారా బహుగా గౌరవించబడినవి; అయితే అవన్ని ప్రేమలేకపోతే ఏకముగా నిష్ప్రయోజనమైనవి. ప్రేమలేనప్పుడు ఏది క్రీస్తును పైకెత్తుట గాని లేక ఆయన రాజ్యమునకు క్షేమాభివృద్ధిగాని చేయదు. శ్రేష్టమైన కృపా వరములను అపేక్షించమని పౌలు చెప్పినాడు (12:31), అయితే సహోదరులు ఆ వరములను అందరికి కనబడేలా ఉంచవలెనని అతడు కోరుకొనినాడు.

ప్రవచన వరము బోధించుటతో సమానమైనది, అయితే ప్రవక్త దేవునినుండి అధికారపూర్వకముగా మాటలాడుతాడు. ప్రవక్త యొక్క ఉపన్యాసమును దేవుడు ప్రత్యక్షపరుస్తాడు (12:10, 11 చూడండి). భాషలు చేసిన దానికంటె ప్రవచనము సంఘమును ఎక్కువగా అభివృద్ధి చేస్తుంది. ఎందుకంటె ప్రవచించువాడు, "క్షేమాభివృద్ధియు హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు . . . మనుష్యులతో మాటలాడుచున్నాడు" (14:3). అన్య భాషలలో వెల్లడించబడిన సందేశము అర్థము చెప్పువాఁడు లేనియెడల అర్థరహితమౌతుంది, అయితే వారు చక్కగా అర్థము చేసికొనునట్లు, ప్రవక్త దేవుని నుండి గొప్ప సత్యములను ప్రకటించునట్లు పిలువబడినాడు. అలాంటి నాయకుని నుండి వచ్చు నడిపింపు "ఇతరులను బలపరస్తుంది, వారిని ప్రోత్సహిస్తుంది మరియు వారిని ఓదారుస్తుంది" (NLT).

ప్రవచనము నుండి అపొస్తలుడు **మర్మములను** (μυστήρια, *mustēria*) అర్థము చేసికొనుటకు తిరిగినాడు. గ్రీకు మత ప్రపంచములో ఇది ఒక ప్రాముఖ్యమైన మాట. Dionysus మరియు Demeter అను దేవతలకు అర్పించుకొనిన మత గుంపులు పురాతన మర్మమైన కర్మకాండములను కలిగియున్నవి, అవి దేవతలకు సంబంధించిన లోతైన విషయములను అనుభవించ కోరుకొను ప్రారంభకులకు అవసరమై యున్నవి. మర్మమైన కర్మకాండలు, Isis మరియు Cybele అను గ్రీకు ప్రపంచమునకు ఇటీవల క్రొత్తగా పరిచయము చేయబడిన దేవతల ఈశాన్య మత గుంపులకు కూడ ప్రాముఖ్యమైనవి. క్రీస్తునందు మర్మములన్నియు బయలుపరచబడినవి (ఎఫెసీ. 3:4-6, 9). అయినప్పటికి, అన్ని మర్మముల - అన్య, యూదా మరియు క్రైస్తవ మర్మముల - జ్ఞానము ప్రేమ యొక్క నడిపింపు హస్తములేకుండ ఏమీ లేనట్లే.

**జ్ఞానము** పౌలు హృదయమునకు సమీపమైయున్నది. "భాషలతో పదివేల మాటలు పలుకుటకంటె, . . . నా మనస్సుతో ఐదు మాటలు పలుకుట మేలు" (14:19) అని అతడు చెప్పినాడు. అతని మనస్సు మరియు హృదయములోని క్రైస్తవుని విశ్వాసము, జ్ఞానముపై ఉంచబడు తుంది; అయితే ప్రభువు మరియు ఆయన ప్రజలకొరకైన ప్రేమ రాహిత్యపు జ్ఞానము మాత్రము నిష్ప్రయోజనము. ఒక క్రైస్తవునికి విశ్వాసము కన్న ఏదికూడ ఎక్కువ కాదు. విశ్వాసము అత్యుత్తమమైన ఉద్దేశము; అది దేవుని యందలి విశ్వాసుల నమ్మిక మరియు నిరీక్షణను చుట్టుకొని ఉంటుంది. దేవునియందలి విశ్వాసము అసాధ్యమైనవాటిని నెరవేర్చ గలదని చెప్పుటకు యేసు అలంకారిక భాషను వాడినాడు (మత్తయి 21:21). ప్రేమలేకుండ జ్ఞానము లేక విశ్వాసము ఉన్నదని చెప్పుకొనుట క్రీస్తునందలి జీవితమును అపహాస్యము చేయుటే అవుతుంది.

**వచనము 3.** బాగా విలువైన అద్భుత వరములు - భాషలు, ప్రవచనము, జ్ఞానము మరియు విశ్వాసము కూడ - అభ్యసించువారు ప్రేమ కలిగిలేనట్లయితే అవి నిరుపయోగమని పౌలు చెప్పినాడు. ఒకడు ఈ వరములను అత్యున్నత స్థాయిలో కలిగి యున్నప్పటికి కూడ అతనికి ప్రేమ లేనట్లయితే అవి నిష్ప్రయోజనము. ఒకవిధమైన జ్ఞానము వ్యక్తిగత పోటీకి నడిపిస్తుంది, అది శరీర ఐక్యతను నాశనము చేస్తుంది. సహజ జ్ఞానము కలిగిన ఒక ప్రవక్త నిర్లక్ష్యముగా, ప్రేమలేని విధానములో సత్యమును మాటలాడవచ్చును. అతనికి లేఖనములను గూర్చి లోతైన జ్ఞానము ఉండి ఉండవచ్చును మరియు మర్మములన్నియు ఎరిగి యుండవచ్చును; అయినా, ప్రేమగల హృదయమునుండి మాటలాడుటలో అతడు తప్పిపోయినట్లయితే, అతని ప్రయత్నములు సంపూర్ణ ఓటమిని నిర్ణయిస్తాయి.

వారికి ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి ఇక్కడనుండి అక్కడికి పొమ్మంటె పోతుందని (మత్తయి 17:20, 21) యేసు తన శిష్యులకు చెప్పినాడు. ప్రేమలేకుండ అత్యుత్తమ విశ్వాసము కూడ నిరుపయోగమైనది. John Stott దానిని ఈ విధముగా చెప్పినాడు: "ప్రేమ ముఖ్యమైనది, సర్వోత్కృష్టమైనది, అన్నింటికంటె మించినది, దేవుని ప్రజల యొక్క లక్షణమును వర్గీకరించునదైయున్నది. ఏదీ దానిని స్థానభ్రంశము చెందించదు. ప్రేమ పరమశ్రేష్టమైనది."[6] కొరింథీయుల అభ్యాసము కాకపోతే వారి బోధ, ప్రేమను దాని స్థానమునుండి అద్భుత వరములకు అనుకూలముగా త్రోసినది.

ప్రేమలేకుండ, ఆత్మీయ వరములు ప్రయోజనము లేకుండపోతాయి. అది అతని చదువరులపై ముద్రించబడియుండగా ప్రవర్తించుటకు ఒకడు ప్రేమద్వారా ఎలా కదిలింపబడతాడు అను పౌలు ఆసక్తి ఎక్కువగా ప్రేమను నిర్వచించుటకు సంబంధించినది కాదు. ఆచరణ యోగ్యము కానిదానినుండి నిర్మాణాత్మకమైన దానికి ప్రేమ, విశ్వాసము మార్చబడనంతవరకు క్రీస్తువలె ఉండము. ఆ కారణమునుబట్టి, అపొస్తలుని ఆలోచనలు, ప్రేమ అనే ఉద్దేశమునుండి ప్రేరేపించుటకు ప్రేమ ఎదురుచూచు వివిధ రకముల వ్యక్తిగత బలులకు కదిలింపబడినవి. ఉదాహరణకు, పెద్దమొత్తములో ధనము ఇచ్చుటకు లేక పరమోత్తమమైన బలి ఇచ్చుటకు - తన జీవితమును

ఘణముగా పెట్టుటకు - గర్వము, అహంభావము, లేక ప్రసిద్ధి కావలెనన్న కోరిక ఒకనిని కదిలించవచ్చును. ఒకడు సహించు వ్యక్తిగత నష్టము ఏదైనప్పటికి, తోటి వ్యక్తి కొరకు లేక దేవుని కొరకు ఒకడు చేసేది ప్రేమతో చేయకపోయినట్లయితే, అది నిరుపయోగమని పౌలు చెప్పినాడు. క్రీస్తునందు ఒకడు చేసేది ప్రాముఖ్యమైనది కాదు, అయితే హృదయములోనుండి పొంగు చర్య ప్రాముఖ్యమైనది.

13:3లో గ్రీకు తర్జుమానుండి రెండు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. "పోషణ" (ψωμίζω, *psōmizō*) అను క్రియను వివరించుటకు మంచి పద్ధతితో మొదటిది ఉంటుంది. ఇది క్రొత్త నిబంధనలో ఇక్కడ మరియు రోమా. 12:20లో మాత్రమే సంభవిస్తుంది. అది ఒకరకమైన ఇచ్చుటను సూచిస్తుంది, పేరుకు, ఆకలిగొనినవారికి "ఆహారము ఇచ్చుట," లేక "ఒక రొట్టె ముక్కను ఇచ్చుట." "రొట్టె"కు ఆధునిక గ్రీకు మాట (ψωμί, *psōmi*) **బీదల పోషణకొరకు** అని చదువుటలో మాట యొక్క ముఖ్యమైన అర్థమును NASB పట్టుకొన్నది.

1 కొరింథీయుల యొక్క పురాతన గ్రీకు ప్రతులకు సంబంధించి రెండవ ప్రశ్న ఉన్నది. గ్రీకు మాట కలిగిన అదే భావమును ఇంగ్లీషు మాట కూడ కలిగి ఉండవలెనని ఒకడు తర్జుమాదారులను ప్రశ్నించవచ్చును; ఇతరులు పురాతన గ్రీకు వ్రాత ప్రతులు (చేతితో వ్రాయబడినవి) వేరుగా చదువబడవచ్చును అనుకొంటారు. **కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను** అను వాక్య సముదాయమును ఇంగ్లీషు తర్జుమాలన్ని ఒకే విధముగా చదువబడుచున్నవి; అయినప్పటికి, ఆలోచించదగిన రుజువులు వేరే అర్థమును సూచించుచున్నవి. ప్రధానముగా ఎంచిన పురాతన ప్రతులు, "కాల్చబడుటకు" (καυθήσομαι, *kauthēsomai*, a future passive indicative), కలిగియుండుటకు బదులు (καυθήσωμαι, *kauthēsōmai*, an aorist passive subjunctive), కలిగియున్నది,[7] (καυχήσωμαι, "అతిశయపడుట లేక ఒకడు తనలో మహిమపరచబడుట")గా ఉన్నది. ఉచ్చరించుటలో ఈ మాటలన్ని ఒకదానికొకటి దగ్గర అర్థమును కలిగియున్నవి. పురాతన శాస్త్రులు తమ ముందు ఒక మాట ఉండగా యాదృచ్ఛికముగా వేరొక మాటను దాఖలుపరచి ఉంటారు. గ్రంథమును చదువుటకు తేలికగా ఉండునట్లు, దానిని ఎక్కువ కష్టము కాకుండ చూచుటకు, శాస్త్రులు ఎదురుచూచి బహుశా తప్పుగా దాఖలుచేసి ఉంటారు అని గ్రంథమును తర్జుమా చేసిన పండితులు సాధారణముగా అంగీకరించి ఉంటారు. కాబట్టి చాలా కష్టమైన వాటిని అసలైనవిగా చదువుటకు వారు అంగీకరించినట్లు కనిపిస్తుంది. ఈ విషయములో, చాలా కష్టమైన మరియు నమ్మదగినవని చదువుట యొక్క అర్థము "అతిశయించుటకు." పౌలు, అతడు పత్రికను వ్రాస్తున్నప్పుడు *kauchēsōmai* అను క్రియను వాడినట్ల యితే, మంచి తర్జుమా ఈ విధముగా ఉండి ఉంటుంది "నా శరీరమును ఇచ్చినట్లయితే నేను అతిశయించవచ్చును." అదృష్టవశాత్తు, రెండింటిని చదువుటలోని వ్యత్యాస ఫలితము అర్థములో చిన్న మార్పు మాత్రమే.

## ప్రేమయొక్క లక్షణములు (13:4-7)

**[4]ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; [5]అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులోఉంచుకొనదు. [6]దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును. [7]అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించు ను; అన్నిటిని ఓర్చును.**

1874లో, తన సాంప్రదాయ సందేశములో, Henry Drummond పౌలు ప్రేమయొక్క వివరణను త్రిభుజాకార గాజు పట్టకమునుండి ప్రసరించు వెలుగు పరావర్తనము చెంది దానిలో ఉన్న వివిధ భాగములు విడిపోవుటతో పోల్చినాడు. Drummond ఇలా వ్రాసినాడు.

> ఒక శాస్త్రజ్ఞుడు ఒక కాంతిపుంజమును తీసికొని దానిని ఒక గాజు పట్టకము ద్వారా పోనిచ్చుట నీవు చూచుచుండగా, అది ఆ గాజు పట్టకమునుండి పరావర్తనము చెంది రెండవ ప్రక్కకు దానిలో ఉన్న వేరువేరు రంగులు - ఎరుపు, నీలము, పసుపు, ఊదారంగు, ఆరంజి రంగు మరియు ఇతర ఇంద్రధనస్సు రంగులన్ని వచ్చుట నీవు చూచినట్లు - అలాగే పౌలు ఈ విషయమును పోనిచ్చినాడు, తన సహజ ప్రేరణయొక్క పరావర్త పట్టకము ద్వారా ప్రేమను పోనిచ్చినాడు, రెండవ ప్రక్క అది దాని మూలకములుగా విడివడి బయటకు వచ్చినది.[8]

"ప్రేమ" ప్రత్యేక ప్రకాశమానమైనది, అంత అధికముగా వాడబడి అన్నిటిని దానిలో కలుపుకొన్న అలాంటి వాక్యము, ఇంగ్లీషు మాటలాడు దేశములలో దాని అర్థమును పూర్తిగా కోల్పోయినది. అది శక్తిలేనిదైనది లేక దాని మర్మము విడిచిపెట్టబడినది. సంపూర్ణ నిష్కా పట్యముతో, ప్రజలు వారి అనుకూల అవకాశములు, వారి దేశపు మరియు వారి తల్లుల అలవాట్లను ప్రతిదానిని ప్రేమిస్తున్నామని చెప్పుకొంటారు. అదే మాట, పిల్లలు, స్నేహితులు మరియు హృదయ స్పందనల పట్ల భావములను వివరించుటకు వాడబడినది. ప్రకటన దారులు, కార్లు, మందుల తయారీ ఉత్పత్తులలో మరియు వస్త్ర ప్రకటనలలో "ప్రేమ"ను కలుపుతారు. అంతా అదేనని అర్థమిస్తుంది; అది ఏమీ లేదని కూడ అర్థమిస్తుంది.

మొదటి శతాబ్దపు గ్రీకు-రోమా ప్రపంచములోని ప్రాణాధారమైన ఈ క్రైస్తవ ఉద్దేశమునకు అగాపేను ఎన్నుకొనుటలో తీవ్రమైన వ్యతిరేకతే, పాశ్చాత్య సంస్కృతిలో "ప్రేమ" అను మాట అంతగా క్షీణించుటకు కారణమైనది. "విశ్వాసము" (πίστις, *pistis*), "కృప" (χάρις, *charis*), మరియు "నిరీక్షణ" (ἐλπίς, *elpis*) అను మాటలు వారి చుట్టు ఉన్న లోకములోని సాధారణ శబ్ద సముదాయము నుండి క్రొత్త నిబంధన గ్రంథకర్తల ద్వారా ఎన్నుకొనబడినవి. అవి అవసరమైన విధానములో మెరుగుపరచబడినవి మరియు తిరిగి నిర్వచించబడినవి; అయితే అదే ప్రపంచములో, అగాపే అను మాట

అసాధారణమైనది. యేసు మరియు ఆయన అనుచరులు, మానవ మరియు దైవత్వపు ఇద్దరి బంధుత్వములో మౌలికమైన క్రొత్త ఉద్దేశమును పరిచయము చేయుటకు ఈ తక్కువగా వాడబడిన మాటను ఒంటరి చేసినారు. తమ సమకాలికులు ఆ మాటను క్రొత్త అర్థములోనికి కలుపుచుండగా, వారిచ్చిన అర్థమును కనుగొనుట అపొస్తలుల గురి కాదు. క్రీస్తును అనుసరించుటకు ధైర్యముగల వారి కొరకు క్రైస్తవ ప్రేమను వివరించుటకు పైనుండి వచ్చు నడిపింపుతో పౌలు పంపించబడినాడు. దేవుని చిత్తమైన ఆ ప్రేమను తన ప్రజలకు రుజువు చేయుటకు క్రియ లేక నామ వాచకము తేలికగా వాడబడలేదు.

**వచనము 4.** అపొస్తలుడు మనకిచ్చిన జాబితా ప్రవర్తనకు సంబంధించినది, సున్నిత భావములకు సంబంధించినది కాదు.[9] రెండు అనుకూలతలు మూడు ప్రతికూలతలతో, ప్రేమలో కలిసియున్న భాగముల పరిశీలనను అతడు ప్రారంభించినాడు.

**ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును.** ఒకని స్థానములో మరొకని ఉంచుకొనుటకు ప్రయత్నించుట సహోదరుని లేక పొరుగువాని బలహీనతలను దీర్ఘకాలము సహించుట అవుతుంది. ఒకడు క్షమింపబడవలెనని కోరుకొనునట్లు, ఒకని సొంత తప్పిదములు మరియు ఓటములు గుర్తుంచుకొనునట్లు అతనిని క్షమించవలెను. క్లుప్తముగా ప్రేమ దయను కూర్చుకొని ఆలింగనము చేసికొంటుంది. దేవుడు దయగలవాడు అవుటవలన, ఆయన నైతిక విశ్వ నిర్మాణములో దయను నిర్మించినాడు. క్రైస్తవ ప్రేమ మరియు దయ సృష్టికర్త యొక్క స్వభావమును ప్రతిబింబిస్తుంది.

ప్రేమ అసూయ కాదు. అధిక దృశ్యమైన ఆత్మయొక్క అద్భుత వరములు - ఉదా: భాషలతో మాటలాడుట, రోగులను స్వస్థపరచుట, లేక ఒకవేళ ప్రవచన వరముల కొరకు కూడ కొరింథీయులలోని పోటీని ఉదహరించుటకు బహుశా అసూయ వాడబడి ఉంటుంది.

**ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు.** అద్భుత వరములు, మత్సరపడుటకు మరియు ఒకరికంటె ఒకరు శ్రేష్టమైనవారుగా నటించు సందర్భములకు నడిపించినవి. ఈ పోటీ తత్వము కొరింథులో విశ్వాసికి విరోధముగా విశ్వాసిని పురికొల్పినది. అపొస్తలుని ప్రేమ విశ్లేషణ, క్రైస్తవులు తమ పాత స్వప్రయోజన పద్ధతులను కూలగొట్టి ప్రేమ మార్గములను నేర్చుకొనవలసి యున్నదని స్పష్టము చేసినది. ప్రేమించు వాడు తనలోనికి ప్రేమను పీల్చుకొనడు, అతడెప్పుడు తన గురించి మాటలాడుతాడు లేక తానేమైయున్నాడో దాని గూర్చి అతిశయపడతాడు లేక తాను చేసిన దానినిబట్టి అతిశయపడతాడు.

ఒక వ్యక్తియొక్క స్వంత కార్యక్రమ పట్టిలోనికి ప్రేమ తేలికగా సరిపడి ఉంటుందని అన్యులకు అపొస్తలుడైనవాడు బాగుగా ఎరిగియున్నాడు. ప్రతి విధమైన విభజన మరియు అనీతి ప్రవర్తనను న్యాయమైనవిగా చూపుటకు అది వాడబడవచ్చును. మరికొంత ప్రతిబింబము మరియు నిర్వచనము అక్కరలేకుండ, మానవ ప్రవర్తనలో వ్యభిచారము మరియు బలత్కారముగా పుచ్చుకొనుట నుండి అన్ని కలిపి, బాగా అయిష్టమైన మూలకములు కొన్నిటిని న్యాయమైనవిగా చూపుటకు సాకుగా ప్రేమ

వాడబడవచ్చును. James D. G. Dunn, ప్రకారము:

> ప్రేమ దానికదే . . . వ్యక్తిగత అవకాశపు స్వంత కార్యక్రమ వివరములను దాచుటకు, నమ్మించుటకు పైన కప్పుకొను వస్త్రము, చేతితో చేయు పనిగా నిర్బంధమైన దానిగా ఉద్రేకపూరిత అధికారమును చెప్పుకొనుటకు ఆడంభరము కొరకు నాదని చెప్పుకొనుట.[10]

**వచనము 5. అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు.** క్రీస్తు తన ప్రజలనుండి కోరుకొను ఒక విధమైన జీవితముతో "ప్రేమ" యొక్క నిజమైన అర్థమును నింపుటను అపొస్తలుడు కొనసాగిస్తున్నాడు. అర్థము చేసికొనుటకు సహాయముగా ఆయన విరుద్ధతవైపు తిరిగినాడు. ప్రేమ క్రీస్తులాంటి పద్ధతికి విరుద్ధముగా ప్రవర్తిస్తుంది. స్వప్రయోజన గురుల ద్వారా కదలింపబడి, భక్తిగల ప్రజలు తుచ్ఛమైనదిగా గుర్తించిన ప్రవర్తనకు సంబంధించి ప్రేమ న్యాయమైనదని ఒకడు చెప్పుకొనవచ్చును. ప్రజలు ఇతరులకు చేయు కొన్ని విషయ ములు, ప్రేమతో ఎప్పటికి గందరగోళము చేయబడవని పౌలు ప్రకటించినాడు. ఇతరులవైపు విసరు సిగ్గుమాలిన నిందలు, గర్వపు మాటలు, ఇతరులలో నీచమైన దానిని చూచుట, ఒకని స్వంత అవకాశము కొరకు వెదకుకొనుట: అలాంటి ప్రవర్తనకు క్రైస్తవ జీవితములో ఎలాంటి భాగము లేదు.

ప్రేమ **త్వరగా కోపపడదు.** παροξύνω (*paroxunō,* "కోపపడు") అను మాట స్నేహితుల మధ్య పోటీని పురికొల్పుటను సూచిస్తుంది. అది ὀξύνω (*oxunō*, "to sharpen") యొక్క కలయిక. "ప్రేమ త్వరగా కోపపడదు" అని చెప్పుటకు పౌలు ఆ మాటను వాడినాడు. కలగలసిన క్రియ ప్రజలను జగడమునకు రేపి కోపపడేలా చేయు నీచ స్వభావమును సూచిస్తుంది. జగడములకు కారణమగుటలో ప్రేమ సంతోషపడదు. "సత్యమును కాపాడుటకు" వెనుక దాగుకొనువాడు, వివాదమునందు తన సంతోషమును తృప్తిపరచుకొనువాడు, ప్రేమను గూర్చి ఎంతో నేర్చుకొనవలసి యున్నది.

ప్రేమ **అపకారమును మనస్సులో ఉంచుకొనదు.** ప్రేమించు క్రైస్తవుడు దీర్ఘశాంతము కలిగినవాడు, అతడు అక్రమము అనుకొన్నదానిని వేరొకడు చేసినప్పుడు తేలికగా కోపపడడు. ప్రేమ వ్యవహరించవలసి వచ్చినప్పుడు, ఇతరులతో మర్యాదగా వ్యవహరిస్తుంది, మరియు బలహీనుని తెలివిగా సరి చేస్తుంది. ప్రేమ చెడు ద్వారా వ్యక్తిగతముగా హాని పొందినప్పుడు అది దాని తాలూకు విషయములను జ్ఞాపకమందుంచుకొనదు. ఇతరుల వ్యక్తిగత యోగ్యత యొక్క మదింపుపై ఆధారపడి ఒకడు ప్రేమించడు, అయితే అతని స్వంత క్రైస్తవ హృదయములో గట్టిగా పట్టుబట్టిన వైఖరిపై ఆధారపడి ప్రేమిస్తాడు.

**వచనము 6.** ప్రేమ **దుర్నీతి విషయమై సంతోషపడదు.** ఒకడు ప్రేమించినప్పుడు, ఇతరులు తనకు చేసిన తప్పులను లేక తను ఇతరులకు చేసిన వాటిని ఎత్తిచూపుటలో సంతోషపడడు. ఇతరులు ఏమి చెప్పినారో లేక చేసినారో అది కపటముగా విస్మయముతో చెప్పుటను బట్టి ఒక ప్రత్యేకమైన స్వనీతిపరుని కోపము వస్తుంది.

అలాంటి స్వభావము తన స్వంత ఉన్నతిని కాచుకొను తృప్తికి ఒక వ్యక్తిని అనుమతిస్తుంది.

ప్రేమ **సత్యమందు సంతోషించును.** ప్రేమ నీతి మరియు మంచితనమునందు సంతోషిస్తుంది. ఒక క్రైస్తవుని స్వంత యోగ్యత యొక్క తెలివి క్రీస్తునందు నిరంతరము ఎదుగుటనుండి వస్తుంది, ఇతరులలో చెడును చూచుటవలన కాదు. ప్రేమించువాడు సత్యమును వెదకుతాడు. సత్యమును కనుగొన్నట్లయితే అనీతిపరులను జ్ఞానమునకు నడిపిస్తుంది, గుసగుస మాటలాడుట లేక వ్యక్తిగత ప్రయోజనమును వెదకుట కాక, సత్యము కొరకు నిలబడుట ఒక అవకాశము.

పౌలు తాను చెప్పిన దానిని బట్టి ప్రేమను నిర్వచించటమే కాక, ఆ రోజులలో ప్రసిద్ధి చెందిన కొన్ని నిర్వచనములను ఉద్దేశపూర్వకముగా తప్పించుటకు కూడ అతడు చూచినాడు. ఉదాహరణకు, పౌలుతో సమకాలీకులైన వారి నైతికతల మధ్య, మనస్సు యొక్క మానసిక మరియు ఉద్రేక స్థితులలో ఉన్నతముగా వెలకట్టబడినది, సంక్షేమము మరియు సంతోషము (εὐδαιμονία, *eudaimonia*). ఉద్దేశమును పౌలు వాస్తవముగా ఎరుగనట్లున్నాడు. క్రీస్తు ద్వారా దేవునితో ఒకని సంబంధము నుండి సంతోషము వృద్ధి చెందుతుంది, వారిలో బాహ్యముగా తెలియు పరిస్థితులు ఏమైనప్పటికి, వాటితో వచ్చిపోయే సుఖసంతోషము కంటె స్వంత తృప్తి మరియు సమాధానము యొక్క అంతరంగ భావము ఎంతో విలువైనది.

**వచనము 7.** ప్రేమ **అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును.** మరి నాలుగు సాధ్యతలను జతచేయుట ద్వారా, పౌలు తన చదువరులకు ప్రేమ "తాళుకొనును," "నమ్మును," "నిరీక్షించును" మరియు "ఓర్చుకొనును" అని గుర్తు చేస్తున్నాడు. ప్రేమించువాడు ఇతరుల వ్యక్తిగత తప్పులను, ఓటములను దయతో చూస్తాడు (1 పేతురు 4:8 చూడండి). సందేహ ప్రయోజనమును చేకూర్చుటలో ప్రేమ చింతిస్తుంది. సున్నితముగా పరిశీలించువారు హంతకులు, అబద్ధికులు లేక దొంగలు మాత్రమే ప్రపంచములో పాపులు కాదు అని కనుగొంటారు. ప్రేమింపబడి, గౌరవింపబడేవారు కూడ అల్పబుద్ధి, క్రూరత్వం లేక స్వప్రయోజనకరమైన ఉద్దేశములకు విరుద్ధముగా కొన్నిసార్లు ఇబ్బంది పడవచ్చును. ఇతరుల తప్పులపట్ల మర్యాదగా ఉండమని ప్రేమ క్రైస్తవులకు పిలుస్తుంది. కొన్నిసార్లు బలహీనమైన ఎంపికలు చేయువారిలో ఘనమైన మరియు ఔదార్యముగల యోగ్యతలు కనుగొనబడతాయి. ఇదంతా, ప్రేమ యొక్క మర్మము తప్పులను చూచి చూడనట్లు ఉండుటను చెబుతుందని అర్థము కాదు. క్రైస్తవులు పాపము నుండి తిరిగి మంచి చేయుట నేర్చుకొంటారు, అయితే క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట మానవ హృదయములోని ప్రతి పాపపు పోకడను సిలువవేయదు. వారు ప్రేమించు మరియు గౌరవించు వ్యక్తుల ద్వారా చేయబడిన విచారమైన ఎన్నికలను క్రైస్తవులు ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు, సహోదరులు సందేహపడనవసరము లేదు. ప్రభువు సంఘము యొక్క సభ్యులు అవసరమైనప్పుడు ఒకరినొకరు సరిచేసికొనవలెను; అలా చేయుటలో తప్పిపోవుట పిరికితనమవుతుంది. తాను ప్రేమించిన వారికొరకైన అతని శ్రద్ధ మరియు ఆసక్తిలో భాగముగా పౌలు గద్దించుట, ఖండించుట చూడవచ్చును.

క్రైస్తవుడు, విభేదములను లేక హింసను లేక అగౌరవమును ఎదుర్కొనినప్పుడు అతని పట్ల మర్యాదగా ఉండమని మరియు మారుమనస్సు పొందుటకు అర్థించమని పిలచుట ప్రేమ యొక్క కోరికయై యున్నది. తరచుగా మరువబడిన యూదా పత్రిక ఇలా చెబుతుంది, "సందేహపడువారిమీద కనికరము చూపుడి. అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైన వారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి" (యూదా 22, 23). ప్రేమ యొక్క మొదటి అపేక్ష సహోదరుని నమ్ముట, అతడు సత్యము చెప్పినాడనుకొనుటకు, అతని వైపు చేచి అతనిలో శ్రేష్టమైన దానిని కనుగొనవలెను. తప్పును గూర్చి ఒక సహోదరుని ఎదుర్కొనుట అవసరమైనప్పుడు, అతనిని గద్దించుట అతనికన్న ఉన్నతముగా కనబడుటకు చేసినట్లు ఉండ కూడదు.

## ప్రేమ యొక్క శాశ్వతత్వము (13:8-12)

**8ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకమగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును; 9మనము కొంతమట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము గాని 10పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును. 11నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవాని వలె యోచించితిని. ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని. 12ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము; అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగి యున్నాను; అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును.**

అద్భుత వరముల యొక్క ప్రత్యక్షత కంటె ప్రేమ శ్రేష్టమైనదని పౌలు వాదించినాడు. అనగా, ప్రేమ "సర్వోత్తమమైన మార్గము" (12:31). బహుశా, అసాధారణముగా సంక్రమించిన వరము ప్రేమను అడ్డుకొనవలసిన అవసరము లేదు; ఒకే వ్యక్తిలో రెండు ఏక కాలములో ఉండవచ్చును. అయితే కొరింథులో, అసాధారణమైన ఆత్మీయ వరములు వెదకబడి, ప్రేమ ప్రత్యక్షపరచబడని విధానములో అభ్యసింపబడుచున్నవి. ప్రేమ విలువను అనుకూల పక్షముగా వాదించుచు, కొందరు కొరింథీ విశ్వాసులద్వారా అనుభవింపబడుతున్న అద్భుత శక్తులు శ్రేష్టమైనవని నమ్ముటకొరకు, అపొస్తలుడు ఇతర కారణములవైపు తిరిగినాడు. భాషలతో మాటలాడుట, స్వస్థపరచుట, జ్ఞానము, మరియు ప్రవచనము క్రీస్తునందలి జీవితమును గూర్చి బోధించుటకు తాత్కాలికముగా మాత్రమే వాడబడిన వరములు; వాటితో పోల్చుట ద్వారా, ప్రేమ క్రైస్తవ్యము యొక్క ప్రధానమైన యోగ్యతయై యున్నది. ప్రేమ శాశ్వతకాలముంటుంది, అయితే అద్భుత వరములు శాశ్వతకాలము ఉండవు.

**వచనము 8. ప్రేమ శాశ్వతకాలముంటుంది** (οὐδέποτε πίπτει, *oudepote piptei*) (అక్షరార్థముగా "ఎప్పటికి తప్పిపోదు"), అని గట్టిగా చెప్పుటద్వారా ప్రేమ యొక్క మార్పు చెందని శాశ్వతత్వమును అపొస్తలుడు నొక్కి చెప్పినాడు. మొదటి శతాబ్దములో

బయలుపరచబడిన అద్భుతముల తాత్కాలిక స్వభావమును మనము చూస్తాము.

పరిశుద్ధాత్మ యొక్క బయలుపాటు ద్వారా కొరింథులోని క్రైస్తవులు పొందిన **ప్రవచనము**, **భాషలు**, మరియు **జ్ఞానము** అను మూడు నిర్దుష్ట వరములతో పౌలు విభేదించినాడు. వీటిలో ప్రవచనము, జ్ఞానము అను రెండు, **నిరర్థకమగును** (καταργηθήσεται, *katargēthēsetai*; καταργέω, *katargeō* యొక్క భవిష్యద్ కర్మార్థకము, "కొట్టిపేయుటకు," "రద్దుచేయుటకు") అతడు చెప్పినాడు. ప్రాథమికముగా అతడు జ్ఞానము, ప్రవచనమును గూర్చి ఏమి చెప్పినాడో భాషలను గురించి కూడ అదే చెప్పినాడు. వీటిలో ప్రతిదాని సంఘటనలో, ఈ వచనములో చెప్పబడిన మూడు అద్భుత వరముల యొక్క తాత్కాలిక స్వభావమునకు విరుద్ధముగా ప్రేమ యొక్క శ్రేష్టత్వము నిలిచి ఉంటుంది.

ఇచ్చేవారి విషయములోను లేక పొందేవారి విషయములోను ప్రేమ ఎప్పటికి తప్పిపోదు. ఎన్నుకొనబడినవారికి ఇవ్వబడిన అద్భుత వరములవలె కాక, ప్రేమ అన్నిటిలో ప్రవేశించదగినదిగా ఉంటుంది. దానికి ప్రకృతి బాహ్యమైన ఆత్మ యొక్క అనుగ్రహము అక్కర లేదు. ఎక్కువగా అపేక్షించిన ఆత్మ యొక్క వరములలో దేనినైనా కలిగియుండుటకంటె ప్రేమ కలిగియుండుట అపారమైన అధిక ప్రాముఖ్యత కలిగినది, ఎందుకంటె క్రైస్తవ ధర్మము మరియు నీతి దానిమీద పునాదివేయబడినవి. ప్రేమలేకుండ ఆత్మీయ వరములు అర్థములేనివి. ఒకడు ప్రేమ యొక్క అవసరతలను తప్పుగా అర్థము చేసికొనవచ్చును లేక వాటిని ఇవ్వబడిన పరిస్థితులకు తప్పుగా అన్వయించవచ్చును, అయితే సంఘ జీవితమునకు ప్రేమే ప్రధానమైనది. పౌలు ప్రవచనమును గాని లేక భాషలను గాని లేక జ్ఞానమును గాని అపార్థము చేయుటలేదు, వాటిని "ఆసక్తితో అపేక్షించమని" అతడు ఇంతకుముందే వారిని వేడుకొనినాడు (12:31). అయినప్పటికి, రాజ్య ప్రజలు అవుటకు కొరింథీయులు తప్పుదారిని ఎన్నుకొనినారని అతడు చెప్పుచున్నాడు. సంఘ ఆత్మీయ హృదయమును తినివేయుచున్న పోటీ స్వభావమునకు చుక్కపెట్టుటకు అపొస్తలుడు ప్రయత్నించుచున్నాడు.

**వచనము 9.** ప్రేమను పోల్చుటలో, 13:8లోని అద్భుత వరములు ఒక భాగము. బాల్యదశలోని సంఘము, పూర్తి బయలుపాటు వచ్చువరకు ఒక ప్రాముఖ్యమైన ఉద్దేశము కొరకు పని చేసినది. సంఘ నిర్మాణము కొరకు జ్ఞానము, ప్రవచనము ప్రాముఖ్యమైనట్లు, దాని నిత్యత్వపు లక్షణమునకు అవి ప్రధానమైనవి కావు. ఈ యుగమునకు మరియు రాబోవు యుగమునకు ప్రేమ ప్రాముఖ్యమైనది. అద్భుత జ్ఞానము మరియు ప్రవచనము పరిశుద్ధాత్మ వరములు అయినప్పటికి, అవి పాక్షికముగా మాత్రమే పనిచేసినవి. **మనము కొంతమట్టుకు యెరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము** అని పౌలు చెప్పినాడు. దేవుడు క్రైస్తవులకు ప్రేమించు సామర్థ్యమును ఇచ్చియున్నాడు. ఆయన ప్రజలముగా మనలో ప్రేమ నిలిచియున్నంత కాలము, మనము ప్రేమించునంతవరకు, దేవునివలె మారునంతవరకు; ఈ యోగ్యత మనకు సంబంధించినదై యుంటుంది. కాబట్టి క్రీస్తు ప్రేమతో ఒకడు తన్నుతాను నింపుకొనినప్పుడు, తన్నుతాను ఉపేక్షించుకొని ఇతరులకు మేలు చేయగలడనునది వాస్తవమైయున్నది.

**వచనము 10.** పౌలు దానిని ఇంతకుముందే స్థాపించినాడు, ప్రేమ శాశ్వతకాలము ఉంటుండగా, ఆత్మ యొక్క అద్భుత వరములు ఉండవు. ఎందుకంటె అవి ముగిసిపోతాయి, కాలముతో పనిలేని దేవుడిచ్చిన ప్రేమ యొక్క యోగ్యతపై నిలిచియుండుటకు కొరింథీ క్రైస్తవులు మంచిగానే పని చేస్తున్నారు. దేవుని మహిమకొరకు మరియు ఆయన సంఘ క్షేమాభివృద్ధి కొరకు వారి సహజ అనుగ్రహములను మరియు ఆత్మ యొక్క ప్రత్యేక వరములను ప్రేమ ప్రేరేపించి, కదిలించగలదు. **పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును** అని పౌలు చెప్పినప్పుడు, అతడు చాలా కచ్చితమైన స్థిరమైన ప్రకటన చేస్తున్నాడు. వారు ప్రేమ యొక్క శ్రేష్టతను చూడవలెనని అతడు కోరుకొనినాడు. "పూర్ణము కానిది" కొరింథీయుల ద్వారా ఉన్నతముగా ఎంచబడినది, "పూర్ణమైనది" బయలుపరచబడి నప్పుడు ముగిసిపోతుంది.

**వచనము 11.** "పూర్ణము కానిదానికి," "పూర్ణమైన దానికి" మధ్య పోలికె గీయబడినది. అద్భుత వరములలో "పూర్ణము కానిదాని" రుజువు అంతర్థానమవుటతో కొంతమంది "పరిపూర్ణత" అనేది ప్రేమ భావనలో ఏర్పడిన పరిణతి చెందిన క్రైస్తవ జీవనశైలిలో పొందుపరచబడినదని కొందరు సమర్థిస్తారు. 13:11లో వారు ఆధారమును కనుగొనినారు. **నేను పిల్లవాడినై యున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని** అని పౌలు వ్రాసినాడు. అయితే "పూర్ణమైన దానికి" పౌలు ఉదాహరణ కొంత వివరణను ఇచ్చుటలేదు. "పూర్ణమైన దానిని" గూర్చి ఒకడు ఏ ముగింపునకు వచ్చినను పరిశీలన యొక్క విలువ సమానంగా చెల్లుతుంది. అపరిపక్వ విషయములు మరియు ఆత్మీయ వరములకు అపొస్తలుడు ముగింపును ఎదురుచూచినాడు. పూర్ణమైనది వచ్చినప్పుడు క్రైస్తవులు ఇక ఎంత మాత్రమును అపరిపక్వ విషయములను అంటిపెట్టుకొనియుండరు. కాబట్టి దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి విశ్వాసముగలవారు పరలోకమును ఆనందిస్తారు.

**వచనము 12.** అద్భుతములు చేయు సామర్థ్యము, దేవుడు క్రీస్తునందు అనుగ్రహించిన వాగ్దానముల సత్యమునకు సాక్ష్యముగా ఉన్నది. నేడు వాటి ఉనికిపై పట్టుపట్టిన వారు దృశ్యమైన మరియు భౌతికమైన నిశ్చయమును కోరుకొంటారు. దేవుని యందలి విశ్వాసము దానికదే సరిపోనప్పుడు మాత్రమే సూచనలు అవసరమైయున్నవి. పరలోక రాజ్యములో, క్రైస్తవులు ఎంత మాత్రము **అద్దములో** చూచినట్టు మసకగా,[11] కనబడుటకు మాత్రమే పరిమితము చేయబడలేదు. దానికి బదులు, ఆయనను వారు **ముఖాముఖిగా** ఎరుగుతారు. మోషే కొరకు దేవుడు వాడిన భాషను అపొస్తలుడు అప్పుతెచ్చుకొనినాడు: "నేను గూఢ భావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును" (సంఖ్యా. 12:8). పరలోకములో ప్రభువు విమోచింపబడినవారితో "ముఖాముఖిగా" మాటలాడుతాడు.

క్రొత్తనిబంధన చట్టము ఏర్పడకముందు సంఘములో అధికారము మరియు బోధతో కలిసియున్న ప్రత్యేక ఉద్దేశము కొరకు ప్రకృతికతీతమైన వరములు ఉన్నవని ఈ వాక్య భాగమునకు తాత్విక ముగింపు. నేడు మత ఔత్సాహికుల ద్వారా "అద్భుతములు" అని పిలువబడిన వాటి దృక్పథము, సాధారణ పరిశీలకుల ద్వారా

పరీక్షించబడినప్పుడు మూఢ విశ్వాస రాజ్యములో వాడిపోతుందని అర్థమిస్తుంది. దేవుడు ఇక ఎంతమాత్రము ఒకొక్క విశ్వాసికి అద్భుతములు చేయు శక్తిని ఇవ్వడని నమ్మినవారు, దేవుడు తన ప్రపంచములోనికి అడుగు పెట్టినాడని నమ్ముట కొనసాగిస్తారు. ఆయన తన ప్రజల కోరికలను తీరుస్తాడు మరియు పక్షపాతము లేకుండ వారి ప్రార్థనలకు స్పందిస్తాడు.

తరువాతి వచనములోని క్రైస్తవుల నైతికతలకు సంబంధిచిన పౌలు జాబితా కొరింథీయులలో ఉన్న ఆత్మీయవరముల పోటీతో విభేదిస్తుంది.

## శాశ్వతమైన నైతికతలు: “విశ్వాసము, నిరీక్షణ, [మరియు] ప్రేమ” (13:13)

**వచనము 13.** ప్రేమ యొక్క శ్రేష్టతను చాలా ఘనమైనదిగా చెప్పుచు ప్రేమను మెచ్చుకొనుటలో పౌలు చిట్టచివరి స్థానమునకు చేరినాడు. భక్తి జీవితమును కాపాడుటకు **విశ్వాసము, నిరీక్షణ** మరియు **ప్రేమ** సాధారణ లక్షణములు. వాటిని పౌలు ఒకదానికొకటి తోడుగా ఉంచినాడు (రోమా. 5:1-5; గలతీ. 5:5, 6; కొలొస్స. 1:4, 5; 1 థెస్స. 1:3; 5:8; చూడు తీతు. 2:2). అయితే ఈ మూడింటిలో ప్రేమ అతి ప్రాముఖ్యమైనదని అపొస్తలుడు చెప్పినాడు. కొరింథీయులు ఈ యోగ్యతలలో ఎదుగుచుండగా, ఆత్మయొక్క అసాధారణ వరములను (ప్రవచనము, భాషలు మరియు జ్ఞానము) అభ్యసించుటవలన ఫలితములు తక్కువగా ఉంటాయి. అధిక విలువ కలిగిన కొన్నివిషయముల కొరకు అద్భుత వరములు సిద్ధపరచునవిగా ఉన్నాయి.

ప్రేమ, దానిలోతైన అర్థములో, ప్రజలను దేవుని స్వరూపములోనికి మలచు లక్షణము. క్రీస్తులో వారికి ఈ నూతన జీవితమును ఇచ్చిన దేవుని లక్షణములను కొరింథీయుల వైఖరులు ప్రతిబింబిస్తాయి.

పౌలు ప్రేమయొక్క తన మెచ్చుకోలును మూడు భాగములలోనికి విడగొట్టినాడు. మొదట, అపొస్తలుడు ప్రేమ సంపూర్ణ అత్యావశ్యకమని ప్రకటించినాడు. ప్రేమ లేనప్పుడు ఆత్మీయ వరములు లేక యోగ్యతలు అర్థరహితము (13:1-3). రెండవది, క్రైస్తవ శీలమునకు ప్రేమ సారవంతమైనదని పౌలు వాదించినాడు. ప్రేమ క్రైస్తవుడు అనుభూతిచెందు ఒక నిర్దుష్ట పద్ధతి కాదు; అది అతడు క్రియచేయు పద్ధతి. దేవునికి మరియు ఇతరులకు సేవచేయు విధానములో క్రైస్తవుడు తన మనస్సు, హృదయములోనికి ఈ ఉద్రేకములను మార్చకపోయినట్లయితే, ఉద్రేక ములు వాటికవి ఆత్మతృప్తి కలించేవి మాత్రమే అవుతాయి (13:4-7). మూడవది, ప్రేమ అత్యవసరమైనది. క్రైస్తవ యుగము యొక్క మొదటి భాగములో అసాధారణ వరములు వాటి ఉద్దేశమును నెరవేర్చినవి. ప్రేమ, మరోవైపు, దేవుని పాలనలో శాశ్వతమైన అంశం (13:8-13).

## మరింత అధ్యయనము కొరకు: “పూర్ణమైనది” ఏమిటి? (13:10)

13:10లో పౌలు “పూర్ణమైనది” ఏమిటో వివరించలేదు. కాబట్టి ఈ వాక్య భాగము వివిధ రకములుగా అర్థము చేసికొనవచ్చును. వ్యాఖ్యానకర్తలు మూడు వివరణలపై దృష్టి పెట్టినారు.

*అభిప్రాయము 1: ప్రేమద్వారా ఆత్మీయ పరిపక్వత.* సందర్భమునకు తగినట్లుగా, “పూర్ణమైనది” ప్రేమని కొందరు వాదించినారు. ఎందుకంటె పౌలు ప్రేమ శాశ్వత కాలముండునని గుర్తించినాడు. దానికి విరుద్ధముగా, గతించిపోయేవి లేక ఆగిపోయేవి ఏమిటి? ఆత్మ అనుగ్రహించిన వరములు. క్రైస్తవుడు పరిపక్వత చెందుతుండగా, కారణము విశదమవుతుంది, అతడు ప్రేమించు సామర్థ్యములోనికి ఎదుగుతాడు. అతని ప్రతి మాటలో మరియు క్రియలో ప్రేమ నిత్యమవుతుంది. పరిపక్వత చెందుట అనగా, ప్రేమలో ఎదుగుటతో, అద్భుత వరముల కొరకైన అతని కోరిక తగ్గిపోతుంది. మొదటి శతాబ్దపు క్రైస్తవులు ప్రేమ పరిపూర్ణతలోనికి ఎదుగుచుండగా, వారికిక ఆత్మీయ వరముల అవసరత ఎంతమాత్రమును ఉండదు.

11వ వచనము పరిపక్వతను గూర్చి మాటలాడినది. ఒక వ్యక్తి బాల్యమునుండి యౌవనములోనికి దాటినట్లు, క్రైస్తవుడు ఆత్మీయముగా అభివృద్ధిచెంది, క్రైస్తవ ఒప్పుకోలుతో పాటు వచ్చిన ఉద్రేక మానసిక ప్రేరణల ప్రాథమిక దశను దాటి ముందుకు సాగుతాడు అని చెప్పబడినది. ఆత్మీయ పరిపక్వత అనగా చిన్న పిల్లల చేష్టలను ప్రక్కనబెట్టటమే. ఈ మొదటి శతాబ్దపు క్రైస్తవులకు, వారిని అదుపులో ఉంచిన అద్భుత శక్తులు తక్కువ ప్రాముఖ్యమైనవి, ప్రేమచేత గుర్తింపబడిన జీవితము అధిక ప్రాముఖ్యమైది. పరిపక్వత అనగా క్రీస్తు ద్వారా బోధింపబడిన నైతిక ప్రవర్తనను హత్తుకొనియుండుట.

ఈ వివరణ యొక్క బలహీనత, క్రైస్తవులు పరిపక్వత చెందియుండగా ఆత్మీయ వరములు తక్కువ ప్రాముఖ్యత కలిగినవి ఎందుకు అవుతున్నాయో చూచుట కష్టము. అధికముగా ప్రేమించుటకు ఒకని సామర్థ్యములో ఎదుగుదల, భాషలతో మాటలాడుట లేక రోగులను స్వస్థపరచుట తక్కువ గుర్తింపు కలిగినవని ఎందుకు సూచిస్తున్నది? ఆత్మీయ వరములు మరియు ప్రేమ పరస్పర విరుద్ధమైనవిగా కనిపించక పోవుటవలన, ఒకని ఎదుగుదల మరొకని పతనమెలా అవుతుందనునది అస్పష్టమైయున్నది.

*అభిప్రాయము 2: సంపూర్ణమైన చట్టము.* “పూర్ణమైనది” యొక్క రెండవ అవగాహన జన సముదాయ సంబంధమైనది. దాని దృష్టి ఎక్కువగా కొనసాగుతున్న వ్యక్తి యొక్క ఆత్మీయ ఎదుగుదలపై కాక కొరింథులో మరియు ప్రతిచోట ఉన్న సంఘము ఎదుగుదలపై ఉన్నది. అద్భుత శక్తులు, కేవలము సువార్త సందేశము యొక్క సత్యమును దృఢపరచు ఉద్దేశము కొరకే ఉన్నవని చెప్పబడినది. దేవుడు తన్ను పంపించినాడని దృఢపరచుటకే ఆయన అద్భుతములు చేసినాడని యేసు చెప్పినాడు (యోహాను 5:36). యేసు మృతులలోనుండి తిరిగి లేచినాడని ఆదిమ క్రైస్తవ సువార్త సేవకులు ప్రకటించినప్పుడు, వారు చెప్పిన దానికి వారు నెరవేర్చిన అద్భుతములు విశ్వాసము కలిగించినవి (రోమా. 15:19; 2 కొరింథీ. 12:12; గలతీ. 3:5;

హెబ్రీ. 2:4). క్రొత్తగా మార్పు చెందినవారితో విడిచిపెట్టుటకు లేఖనముల చట్టము లేకపోవుటవలన, ఆదిమ సువార్త బోధకులు ప్రకటించు సత్యమునకు అద్భుత వరములు అధికారమును ఇచ్చినవి.

సువార్త వ్రాయబడుటకు మరియు క్రొత్త నిబంధన లేఖనముల చట్టము స్థాపించబడుటకు ఒక్కసారి పరిశుద్ధాత్మ కారణమైన తరువాత, “పూర్ణమైనది” వచ్చినది. లేఖనములకు పోల్చుటలో, సువార్తకు అవి ఇచ్చు సాక్ష్యములో అద్భుత శక్తులు పాక్షికమైనవి. “పూర్ణమైది” అను దాని విషయములో ఈ వివరణకు సహకరించువారు, “పూర్ణమైది” అనగా పూర్తి లేఖనములను పేర్కొనుటలో ఈ మాట తగినదని సూచిస్తున్నారు.[12] దీనితోపాటు, వారు అనుభవమును కోరుతున్నారు. యేసు మరియు అపొస్తలులు అద్భుతములు చేసినారనుటలో ఎవరు సందేహపడరు. నవీన సంఘములో అదే విధమైన అద్భుతములు సంభవిస్తాయా అని అనేకులు సంశయిస్తున్నారు.

మత సంబంధ విషయములలోని అధికారముతో క్రైస్తవులు ఇబ్బంది పడుటనుండి ఈ వివరణ ఉత్పన్నమైనది. సంఘము యొక్క బోధకొరకు మరియు క్రైస్తవ జీవితము కొరకైన అధికారము యొక్క ప్రశ్నతో ఈ వ్యాఖ్యానము ప్రారంభమయినది, మరియు అది 13:10లో జవాబును కనుగొనినట్లు చెప్పినది. నేడు పరిశుద్ధాత్మ క్రైస్తవులకు అద్భుత జ్ఞానమును, ప్రవచించు సామర్థ్యమును, భాషలతో మాటలాడు సామర్థ్యమును ఇచ్చినట్లయితే, ఈ వరములు పొందిన వ్యక్తులద్వారా మాటలాడబడిన సందేశములు దేవునినుండి వచ్చిన క్రొత్త బయలుపాటులుగా చూడబడవచ్చును. కాబట్టి “పూర్ణము కాని”దాని నెరవేర్చే “పూర్ణమైనది” అని నమ్ముట తార్కికమైనది. అయినప్పటికి, అద్భుత వరములు ఆగిపోక ముందు రాబోవు క్రొత్త నిబంధన చట్టము సంపూర్తి చేయబడవలెనను ఎరుక కొరింథీ క్రైస్తవులు కలిగియుండక పోవచ్చును, కాబట్టి, పౌలు లేఖనములను గూర్చి వారితో మాటలాడుట లేదన్నట్లు కనిపిస్తుంది. భాషలతో మాటలాడుట, మరియు ప్రవచించుట అను కొనసాగుతున్న అద్భుతముల స్వభావమును గూర్చిన ప్రశ్నలు, 1 కొరింథీ. 13 కంటె ఇతర చోట్ల నేడు స్థిరపరచబడినవి. ఉదాహరణకు, ప్రారంభించుటకు అపొ. 8:1-18 మంచి వాక్యభాగము.

*అభిప్రాయము 3: నిత్యజీవము.* “పూర్ణమైనది”కి మూడవ వివరణ, పౌలు రాబోవు యుగమును సూచిస్తున్నాడని చెబుతుంది. “పూర్ణమైనది” అనగా దేవుడు తరువాతి లోకములో విమోచింపబడిన వారికొరకు సిద్ధపరచు జీవితమని వారు చెబుతారు. ఈ అభిప్రాయము ప్రకారము, “. . . నేను పూర్తిగా ఎరుగుదును . . .” (13:12) అని పౌలు వ్రాసినట్లు పరలోకము అతని అంశమైయుండ వచ్చును. క్రొత్త నిబంధనలో అనేక లేఖనములు స్థిరముగా చెప్పినట్టు, మొదటి శతాబ్దపు క్రైస్తవుల మనస్సులలో ప్రభువు యొక్క రెండవ రాకడ, తీర్పు, మరియు నిత్యత్వము అతి శ్రేష్టమైనవై యున్నవి. అద్భుత వరముల లాంటి పాక్షిక విషయములు, అనావశ్యకమైనవి. మరొకప్రక్క ప్రేమ, నిత్యత్వమైన పరిమితిగలది. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, క్రైస్తవులముగా మనము దేవునిపట్ల మరియు తోటి మనుష్యులపట్ల ఉన్న మన ప్రేమను తీసికొనిపోవలసి యున్నది.

పౌలు హెచ్చరికను అర్థము చేసికొనుటకు ఈ చివరి వివరణ మంచి మార్గమైయున్నది. ప్రభువు తిరిగివచ్చు వరకు అద్భుత వరములు కొనసాగింపబడవలెనని ఇది వాదించుట లేదు. అంతేకాక, ప్రభువు తిరిగి వచ్చినప్పుడు దేవుని ప్రజలు ఆయనతో పాటు నిత్య జీవితమును ప్రారంభిస్తారని దాని అర్థము, అద్భుతములకు స్థానము లేదు. ఆ కారణమునుబట్టి, "పూర్ణముకానిది నిరర్థకమగును." దానికి విరుద్ధముగా ప్రేమ నిత్యమైనది. పరలోక రాజ్యములో కూడ ప్రేమ అవసరమైయున్నది.

*ముగింపు.* వీటిలో ప్రతి అభిప్రాయమునకు సంబంధించి ప్రశ్నలు ఉత్పన్నమవుటవలన, "పూర్ణము కానిదాని" నెరవేర్పే "పూర్ణమైనద"ని నమ్ముట మనకు ఉత్తమమైయున్నది. దానికి సంబంధించి వాడబడిన మూడు ఉదాహరణలను చూచుట కూడ మనకు వివేకవంతమైన పనైయుంటుంది. బయలుపరచబడిన అద్భుతములను, పిల్లల అపరిపక్వ తను, మరియు మన జ్ఞానము యొక్క అసంపూర్ణతను, తప్పిపోవు లేక ఆగిపోవు ఆ సహజ లక్షణం యొక్క అతని ఉదాహరణలుగా పౌలు వాడినాడు. ప్రేమ ఎల్లప్పుడు ఉండేది, నిరంతరము ఉండేది మరియు శాశ్వత లక్షణము కలిగినది. బయలుపరచబడిన అద్భుతములు "ఆగిపోవచ్చును" (నేడవి ఆగిపోయినవి). పిల్లల అపరిపక్వత యౌవనములోనికి వచ్చిన తరువాత అంతమైపోతుంది. మన అసంపూర్ణ జ్ఞానము వాడబడిపోతుంది, ముఖ్యముగా మనము పరలోకమునకు వెళ్ళినప్పుడు. వీటికి విరుద్ధముగా నిలిచేది ప్రేమయొక్క శాశ్వతత్వము.

## అన్వయము

### అద్భుతము మరియు నేటి సంఘము

ప్రవచనము, జ్ఞానము, భాషలు, స్వస్థతలు మరియు అద్భుతములు అను అద్భుత వరములు ఈ యుగాంతమునకు ముందు ఆగిపోవుట సంభవిస్తుందని పౌలు అనుకొనినాడా? అవి ఆగిపోయినవా లేక అవి ఎప్పుడు ఆగిపోతాయి? ఈ శతాబ్దములన్నిటిలో స్త్రీ, పురుషులు కలిగియున్న సంఘములు వారి స్వంత సంకల్పమును నెరవేర్చుకొనుట ద్వారా అద్భుత కార్యములు చేయగలిగినారా? వైద్య ప్రయత్నములన్ని విఫలమయిన తరువాత రోగిని స్వస్థపరచగల క్రైస్తవులు నేడున్నారా? ఈ ప్రశ్నలు కేవలము సంశయాస్పదమైనవి కావు. అవి సంఘ స్వభావము, సంఘ అరాధన, మరియు లేఖనముల అధికారమును భరిస్తున్నవి.

ఈ ప్రశ్నలను జాగ్రత్తగా రచించుట ప్రాముఖ్యమైయున్నది. దేవుడు ప్రార్థనలకు స్పందిస్తాడని క్రైస్తవులు అంగీకరిస్తారు. ప్రార్థనలకు ఆయన స్పందన ఇతరాత్ర ఏమి సంభవింపకుండ ఉండుటకు ఆయన జోక్యము చేసికొంటున్నాడని నిర్వచించవచ్చును. ప్రార్థనలు సమర్పించుటకు మాత్రమే విశ్వాసము ప్రాముఖ్యమైనది కాదుగాని, దేవుని జవాబును వెదకుటకు కూడ ప్రాముఖ్యమైనదే.

కొరింథులోని అద్భుతములు, ప్రార్థనకు దేవుని సమయోచితమైన స్పందనను దాటిపోయినవి. నగరములోని కొందరు క్రైస్తవులు, అద్భుత శక్తులు కలిగినవారు, ఒక రోగిని ఒకవేళ మరణమునకు దగ్గరగా ఉన్న ఒక వ్యక్తిని ఎదుర్కొని, మాటచేత అతని స్వస్థపరచవచ్చును. పౌలు కూడ అలాంటి విషయములను కొరింథులో మరియు అనేకచోట్ల చేసినాడు, "సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుటవలన, అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను" (2 కొరింథీ. 12:12) అని అతడు చెప్పినాడు.

పౌలు కొరింథునకు రాకముందు సంవత్సరముల క్రితము, పేతురు, యోహానులు యెరూషలేములో ఒక కుంటి వ్యక్తిని ఎదుర్కొనినారు. పేతురు అతని వైపు చూచి, "నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుము" (అపొ. 3:6) అని చెప్పినాడు. తరువాత తెలియజేసినది ఇలా ఉన్నది, "వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను" (అపొ. 3:8). ఈ కుంటివానివలె శాశ్వతముగా వికలాంగులైనవారిని ఎంతోమందిని అపొస్తలులు స్వస్థపరచి ఉండవచ్చును. ఈ ప్రజలందరిని స్వస్థపరచుటకు పరిశుద్ధాత్మ పేతురును నడిపించినాడను సూచన అపొస్తలుల కార్యములలో ఎక్కడ ఇవ్వబడలేదు. నేడు పరిశుద్ధాత్మయొక్క అద్భుత వరములు సంఘ జీవితములో భాగమని చెప్పుకొనుట, మొదటి శతాబ్దములో ఆత్మచే బలపరచబడిన ప్రజలు చేసినట్లు అవే అద్భుతములు చేయు వ్యక్తులు నేడు సంఘములో ఉన్నారని స్థిరముగా చెప్పినట్టు అవుతుంది. ఇది, దేవుడు క్రైస్తవుల ప్రార్థనలు విని సమయోచిత విధానములలో స్పందిస్తాడని చెప్పుట లాంటిది కాదు.

క్రొత్తనిబంధనలో అద్భుతములు వాటిలో అవి అంతము కలిగినవి కావు. అవి సత్యమునకు దృశ్యమైన మరియు అనుభవపూర్వకమైన సాక్ష్యమును ఇచ్చినవి. గ్రీకు-రోమా ప్రపంచములో ప్రాథమికముగా సువార్త వ్యాప్తిచెందిన తరువాత, మరియు క్రొత్త నిబంధన చట్టము వ్రాయబడి, అంగీకరించబడిన తరువాత, అద్భుతములు ఇక ఎంతమాత్రమును అదేవిధముగా ప్రదర్శించు పాత్రను కలిగిలేవు. ఆదిమ సంఘములో తెలియబడిన అద్భుత శక్తులు, శాశ్వత జీవము కొనసాగే క్రమములో భాగము కావు అని క్రొత్త నిబంధన బోధిస్తుంది, మరియు ఆధునిక అనుభవము నిర్ణయిస్తుంది. వ్యక్తిగత కథలు మరియు సాక్ష్యముల కవతల, ఆధునిక ప్రపంచములోని క్రైస్తవులు వాస్తవమును ఎదుర్కొనవలెను. పౌలు, పేతురు, మరియు యేసు చేసిన అద్భుతములు ఈనాడు ఎంతమాత్రమును సంభవింపవు. నమూనాకు వ్యతిరేకమైన అసాధారణ లేక వ్యత్యాసమైన సంఘటనలను "అద్భుతములు"గా వర్గీకరించకూడదు లేక "అద్భుతములు" అను చిరునామ క్రింద ఉంచకూడదు.

---

సూచనలు

[1]Maimonides (or "Rambam," an acronym for "Rabbeinu Moshe Ben Maimon") *Mishneh Torah*. [2]David E. Aune, *Prophecy in Early Christianity and the Ancient Mediterranean World* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983),

20–21. [3]పౌలు అతని బోధను ఉదహరించుటకు లేక అతని హెచ్చరికకు బలము తెచ్చుకొనుటకు తన సాధారణ జీవితమును మదిరిగా వాడినాడని Carl R. Holladay చెప్పినాడు. (Carl R. Holladay, "1 Corinthians 13: Paul as Apostolic Paradigm," in *Greeks, Romans, and Christians: Essays in Honor of Abraham Malherbe*, ed. David L. Balch, Everett Ferguson, and Wayne A. Meeks [Minneapolis: Fortress Press, 1990], 98.) [4]Ignatius *Letter to the Ephesians* 4; *Letter to the Philadelphians* 1. [5]William Harris, "'Sounding Brass' and Hellenistic Technology," *Biblical Archaeology Review* 8 (January-February 1982): 38–41. [6]John Stott, *The Contemporary Christian* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1992), 148. [7]ఈ మాటలు వేరువేరు రూపములలో ఉన్నప్పటికి, రెండు (καίω, *kaiō*, "to burn") క్రియ నుండి వచ్చినవి; వాటికి మెచ్చుకొనదగిన వ్యత్యాసమైన అర్థము లేదు. [8]Henry Drummond, *The Greatest Thing in the World* (Westwood, N.J.: Fleming H. Revell Co., n.d.), 23–24. [9]D. A. Carson, *Showing the Spirit: A Theological Exposition of 1 Corinthians 12—14* (Grand Rapids, Mich.: Baker Book House, 1987), 61. [10]James D. G. Dunn, *The Theology of Paul the Apostle* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 675.

[11]ఈ వాక్యభాగము ἐν αἰνίγματι (*en ainigmati*, "as a puzzle") క్రొత్తనిబంధనలో ఇక్కట మాత్రమే కనిపస్తుంది. [12]యాకోబు 1:25లో (τέλειος, *teleios*) "పూర్ణమైనది"కి అదే మాట వాడబడినది.